తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శనివారం-02- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 67 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# కాళేశ్వరంపై పీసీ ఘోష్ నివేదిక..

- పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి సమర్పణ
- నివేదిక అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- మేడిగడ్డ-అన్నారం-సుందిళ్లపై కీలక సమాచారం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం అధికారులు సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలోసీఎం రేవంత్‌రెడ్డికి నివేదికను అధికారులు అందజేశారు. ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు కమిటీని నియమించింది తెలంగాణ ప్రభుత్వం. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ సభ్యులుగా కమిటీని నియమించింది. ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈ నెల 4వ తేదీన రాష్ట్ర కేబినెట్‌కు పీసీ ఘోష్ కమిషన్ సమర్పించనుంది.
ఈ క్రమంలో నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తెలిపేందుకు ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీలో నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. కమిటీ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈ నెల 4న రాష్ట్ర కేబినెట్‌కు సమర్పించనుంది. మరోవైపు మంత్రులు, సీఎస్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించారు.

మిగతా 2లో

# రాష్ట్రానికి మరో మణిహారం

- యాదాద్రి పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ జాతికి అంకితం!
- ఇప్పటికే రెండో యూనిట్ ను గత ఏడాదిలో సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు
- ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కు శంకుస్థాపన..



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను ప్రభుత్వం చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. 34,500 కోట్లతో నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్ల నిర్మాణాన్ని చేపట్టింది. దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో అతిపెద్దదైన యాదాద్రి పవర్ ప్లాంట్.. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో కాంతులు విరజిమ్మనుంది. ప్లాంట్ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సందర్శించి

మిగతా 2లో

# రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

- రహమత్‌నగర్‌లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డుల పరామర్శలపై విమర్శ
- 40 లక్షల కుటుంబాలకు కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణలోనే అమలవుతున్న ప్రత్యేక పథకాలు: మంత్రి పొన్నం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు కోరిన పిలుపు




# బనకచర్ల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది

- బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు చేశారు
- ఆంధ్ర పాలకులకు మేలు చేశారు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



వికారాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పు అని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు చేసి ఆంధ్ర పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు పెట్టిన వాటాను వెనక్కి తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్ర పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు.
బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో



# ఫ్యూచర్ సిటీకి కొత్త వెబ్‌సైట్

- ఏ సమాచారం కావాలన్నా అందులోనే
- ఫ్యూచర్ సిటీకి అఫిషియల్ వెబ్‌సైట్ తీసుకురావాలని నిర్ణయించిన సీఎం రేవంత్
- ఐటీ విభాగానికి పని అప్పగింత

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణల ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీకి కొత్త వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆగస్టు 15లోగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ బాధ్యతను ఐటీ శాఖలోని ఓ విభాగానికి అప్పగించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ వెబ్‌సైట్ల తరహాలో ఇది ఉండనుంది. సిటీలో దేని గురించైనా దరఖాస్తు చేసుకోవాలి అంటే ఈ సైట్ ఉపయోగపడుతుంది. ఫ్యూచర్ సిటికీ సంబంధించిన పూర్తి సమాచారం ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు,

మిగతా 2లో

# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై కొనసాగుతున్న విచారణ..

- కస్టడీలో డాక్టర్ నమ్రత
- సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు
- నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారిస్తున్నారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధిస్తున్నారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది.

మిగతా 3లో






## ఆత్మహత్యలకు నిలయంగా దుర్గం చెరువు

- దుర్గం చెరువులో ఉదయాన్నే కనిపించిన మృతదేహం
- గత నెల రోజుల వ్యవధిలో దుర్గం చెరువులో దూకి ముగ్గురు ఆత్మహత్య

2లో

# చెట్లతోనే మానవాళి మనుగడ

- ములుగు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతోంది: మంత్రి వ్యాఖ్య
- అడవులను రక్షిస్తూ పచ్చదనాన్ని పెంచాల్సిన అవసరం
- వనమహోత్సవంపై కలెక్టర్ భావోద్వేగం.. పుస్తకాల నుంచి వాస్తవంగా
- విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పర్యావరణ అవగాహనపై దృష్టి





హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలుగా తయారవుతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ని ఏకో పార్కులో రాష్ట్ర పంచాయతీరాజ్,

మిగతా 2లో

# 1,950 ఇందిరమ్మ ఇళ్లు రద్దు!

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వేగం...
- ఆగస్టు 15 నాటికి గృహప్రవేశం
- తనిఖీల్లో 1,950 అనర్హుల గుర్తింపు.. ఇళ్ల రద్దు, చర్యలు ప్రారంభం
- అర్హులకే ఇళ్లు.. అలసత్వంపై అధికారులు గట్టి చర్యలు




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు. అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు.

మిగతా 3లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

# రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గంలో రహమత్ నగర్ నందు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రసంగిస్తూ గత 10 సంవత్సరాల కాలం లో బి ఆర్ ఎస్ పార్టీ ఒక రేషన్ కార్డు పంపిణీ చేయకపోగా నేడే చేస్తున్నా ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందిలు పెడుతున్నారు. ఇప్పటిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సుమారు 40 లక్షల మందికి కార్డులు జారీ చేసామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని సన్న బియ్యం పథకం మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నారు అని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మహిళలకు ఫ్రీ బస్సు. ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇల్లు పథకం. ఆరోగ్యశ్రీ. ఇంకా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలుపారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల సందర్భంగా ఇక్కడ ప్రజలు కాంగ్రెస్ కి మద్దతుగా నిలిచారో రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. చిత్రంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. నా రాష్ట్ర ఆయిల్ ఫీడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్. వివిధ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు...






# కాళేశ్వరం పై పీసీ ఘోష్ నివేదిక..

(మొదటి పేజీ తరువాయి)

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి.. డీపీఆర్ మొదలు.. మేడిగడ్డ కుంగడం వరకు ఎప్పుడు ఏం జరిగింది..? ఎవరు బాధ్యులు అనే విషయాలను కమిషన్ నివేదికలో పొందుపరిచినట్లు సమాచారం. ఈ క్రమంలో నివేదికపై ఏ విధంగా ముందుకెళ్లాలన్నదానిపై సీఎం రేవంత్ చర్చించారు. దాదాపు 16 నెలల పాటు కమిషన్ విచారణ జరిపింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్ సహా మొత్తం 119 మందిని కమిషన్ విచారించింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కేబినెట్ మీటింగ్ మినిట్స్‌ను ప్రభుత్వం నుంచి తెప్పించుకుని మరీ పరిశీలించింది. ప్రధానంగా మూడు అంశాలను కమిషన్ నివేదికలో ప్రస్తావించింది. డిజైన్‌లో మార్పులు, నిర్మాణ లోపాలు, ఆర్థికపరమైన అంశాలపై నివేదిక సమర్పించింది. హైలెవల్ కమిటీ అనుమతి లేకుండా బడ్జెట్ రిలీజ్ చేసినట్లు నివేదికలో ప్రస్తావించారు. ఐఏఎస్‌లు, ఇంజినీర్ల మధ్య సమన్వయం లోపం.. క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా నాటి ప్రభుత్వ పెద్దల సంప్రదింపులు జరపడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు సమాచారం లేదని కమిషన్ స్పష్టం చేసింది. అధికారుల తప్పిదాలపై లీగల్ అంశాలతో ప్రభుత్వానికి కమిషన్ సిఫార్సు చేసింది.

# బనకచర్ల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసింది...దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.



# రాష్ట్రానికి మరో మణిహారం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో ఎప్పటికప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు. దశల వారీగా పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తినీ ప్రభుత్వం జాతికి అంకితం చేస్తోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ లు పవర్ ప్లాంట్ ను సందర్శించారు. మొదటి యూనిట్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జాతికి అంకితం చేసి కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్ చేశారు. ఇప్పటికే రెండో యూనిట్ ను గత ఏడాది డిసెంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. ప్లాంట్ లో రెండు యూనిట్లను వాడకంలోకి తీసుకురాగా.. 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. జెన్ కో అధికారులు పవర్ ప్లాంట్ పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.



**ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కు శంకుస్థాపన..**

పవర్ ప్లాంట్ ఆవరణలో రూ.928.52కోట్ల అంచనాతో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. మొత్తం 3,52,771.02 చ.మీ.ల విస్తీర్ణంలో టౌన్ షిప్ నిర్మాణం జరగనుండగా, 2,21,903.67 చ.మీ.ల విస్తీర్ణంలో నివాస గృహ సముదాయాలతో టౌన్ షిప్ ను నిర్మించనున్నారు. పవర్ ప్లాంట్ పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించే 2026 మార్చి నాటికి వేల సంఖ్యలో ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు, ఇతర కార్మికులు ఇక్కడ రాత్రింబవళ్లు పని చేయనున్నారు. వీరంతా తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉండాల్సి రావడంతో టౌన్‌షిపను జెన్‌కో నిర్మిస్తోంది. 11 అంతస్తుల బహుళ అంతస్తుల సముదాయాల్లో ఈ క్వార్టర్లు ఉండనున్నాయి. ప్లాంట్ లోని మూడో యూనిట్ రానున్న ఆగస్టు కల్లా, నాలుగో యూనిట్ అక్టోబర్ కల్లా, ఐదో యూనిట్ 2026 మార్చి కల్లా పూర్తి చేసి వాణిజ్య ఉత్పత్తి(సీవోడీ) ప్రారంభించాలని జెన్ కో లక్ష్యంగా పెట్టుకుంది. ఒకేచోట 4 వేల మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ కలిగిన ప్రాంతంగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం రికార్డులకు ఎక్కనుంది.

# ఫ్యూచర్ సిటీకి కొత్త వెబ్‌సైట్

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమల ప్రతినిధుల వివరాలు అందులో ఉంటాయి. భావి నగరంలో ప్రాజెక్టుల సమగ్ర వివరాలను పొందుపరచనున్నారు. దీంతోపాటు ఫ్యూచర్ సిటీ పరిధిలో ఐటీ భవనాలు ఇళ్లు, బహుళ అంతస్తుల భవనాలు, పరిశ్రమలు, ప్రైవేటు విద్యా సంస్థలు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన అనుమతులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. కమిషనర్ల నియామకం తర్వాత పనులు ముందుకు : భావినగర అభివృద్ధి సంస్థ కమిషనర్‌గా ప్రభుత్వం ఐఏఎస్ అధికారిని నియమించింది. కార్యకలాపాల నిర్వహణకు 36మంది అధికారులను నియమించారు. వీరు విధుల్లో చేరిన తర్వాత క్షేత్రస్థాయిలో భూసేకరణ అంశాలను అప్పగించనున్నారు. వారి నియామకం తర్వాత పనులు శరవేగంగా సాగుతాయని అధికారులు భావిస్తున్నారు. అనుకున్న సమయంలో సీటీ నిర్మాణం పూర్తవుతుందని అనుకుంటున్నారు. మరోవైపు మీర్‌ఖాన్‌పేటలో నిర్మిస్తున్న స్కిల్స్ వర్సిటీ సమీపంలోనే ఫ్యూచర్ సిటీ తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు.

**రేడియల్ రోడ్డు నిర్మాణానికి తొలగిన అడ్డంకులు :** మరోవైపు 15వేల ఎకరాల్లో నిర్మించాలి అనుకున్న ఫ్యూచర్ సిటీ మీదుగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారి నిర్మాణానికి ఎట్టకేలకు అడ్డంకులు అన్నీ తొలగాయి. ఓఆర్?ఆర్? సమీపం రావిర్యాల నుంచి ఆర్ఆర్ఆర్ సౌత్ భాగంలోని ఆమనగల్లు వరకు మొత్తం 41.5 కిలోమీటర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయి. దీనికి రతన్‌టాటా రోడ్డుగా పేరు నిర్ణయించారు. రేడియల్ రహదారిని రెండు దశల్లో నిర్మించనున్నారు. తొలి దశలో రావిర్యాల (టాటా ఇంటర్‌ఛేంజ్) నుంచి మీర్‌ఖాన్‌పేట 19.20 కిలోమీటర్ల మేర రోడ్డు, రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆర్ఆర్ఆర్ సౌత్ భాగం పరిధిలోని ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్ల రోడ్డు నిర్మించనున్నారు. హెచ్ఎండీఏ టెండర్లు ఖరారు చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభంకానున్నాయి. రెండు దశలకు కలిపి రహదారి నిర్మాణానికి రూ.4,030 కోట్లు, 1,003 ఎకరల భూసేకరణ రూ.591 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. ఎట్టకేలకు ముందడుగు : ఓఆర్ఆర్ నుంచి మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమనగల్లు మండలాల మీదుగా రోడ్డు నిర్మించేందుకు నిర్ణయించారు. ఈ మండలాల పరిధిలోని మొత్తం 26 గ్రామాల మీదుగా రహదారి వెళ్లనుంది. ఓఆర్ఆర్ ఆర్ఆర్ఆర్ మధ్యలో మొత్తం 11 గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా రావిర్యాల ఆమనగల్లు గ్రీన్‌ఫీల్డ్ రహదారికి నిర్మాణానికి ముందడుగు పడిరది. స్కిల్స్ యూనివర్సిటీకి ఈ రోడ్డు అనుసంధానం అవ్వనుంది.

# చెట్లతోనే మానవాళి మనుగడ

(మొదటి పేజీ తరువాయి)

గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఆర్ పి ఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, టి జి ఎస్ పి 5 వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 25 వేల మొక్కలు నాటాలని లక్ష్యంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ములుగు జిల్లా పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యటక ప్రాంతం తో పాటు దట్టమైన అడవులు ఉండటం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఈకో ప్రాంతంలో వాచ్ టవర్,వాక్ ఫాల్స్ ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమని, అడవులను రక్షిస్తూనే పచ్చదనాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి ద్వారా వారి ఆయుష్ పెరుగుతుందని, అడువులను కాపాడే విషయం లో

తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా చిన్నతనంలో వన మహోత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యేకంగా చదువుకున్నామని కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు అవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉందని, జిల్లాలో వనదేవతలు కొలువై ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా లో అన్ని వసతులతో కూడిన అద్భుతమైన పార్కు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు కృషి చేశారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సామాజిక విలువలు, అడవుల వల్ల కలిగే లాభాలు, ఉపయోగాలు గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఏపీఓ వసంతరావు, ఏ పి డి వెంకటనారాయణ, ఎఫ్ ఆర్ ఓ లు, ఎఫ్ డి ఓ లు, రేంజర్లు, ప్రజా ప్రతినిధులు, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మరియు సంబంధిత అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






# ఆత్మహత్యలకు నిలయంగా దుర్గం చెరువు

**హైదరాబాద్ :** దుర్గం చెరువు ఆత్మహత్యలకు నిలయంగా మారుతోంది.. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి కేంద్రంగా ఆత్మహత్యలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.. గత నెల రోజుల వ్యవధిలో దుర్గం చెరువులో దూకి ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడ్డారు.. మరొకరిని పోలీసులు రక్షించారు. ఈ క్రమంలోనే.. తాజాగా.. హైదరాబాద్‌లోని మాదాపూర్ దుర్గం చెరువులో ఓ వ్యాపారి మృతదేహం లభ్యమవ్వడం కలకలం రేపింది. మృతుడు సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన చంద్రేష్ జైన్‌గా పోలీసులు గుర్తించారు. చంద్రేష్ జైన్ పై గురువారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. గురువారం అతను దుర్గం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..**

సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన చంద్రేష్ జైన్(34) వ్యాపారంలో తీవ్రంగా నష్టపోయాడు.. దీంతో గత కొద్దిరోజులుగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలోనే.. చంద్రేష్ జైన్ తండ్రి కూడా మరణించాడు.. దీంతో



చంద్రేశ్ మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలోనే.. చంద్రేష్ జైన్ గురువారం దుర్గం చెరువు వద్దకు వచ్చిన ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. చంద్రేశ్ కనబడకుండా పోవడంతో కుటుంబ సభ్యులు గురువారం అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే.. జైన్ మృతదేహం శుక్రవారం ఉదయం దుర్గం చెరువులో తేలుతూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మాదాపూర్ పోలీసులు.. మృతదేహాన్ని వెలికి తీసి.. చంద్రేశ్ గా గుర్తించారు.. అనంతరం కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


# 1,950 ఇందిరమ్మ ఇళ్లు రద్దు!

(మొదటి పేజీ తరువాయి)

దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు. ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో




ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడిరచారు. మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.





## కెజిబివి హాస్టల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రవ్యాప్తంగా పలు గురుకుల పాఠశాలల్లో, కెజిబివి హాస్టళ్లలో ఫుడ్ ఫాయిజన్ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, విద్యార్థుల ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని కెజిబివి హాస్టల్‌ను మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ఆకస్మికంగా సందర్శించారు.
వైద్య వృత్తి చేపట్టిన రాజయ్య, విద్యార్థుల ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. హాస్టల్‌ను సమగ్రంగా తనిఖీ చేసిన ఆయన, మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు అందిస్తున్న అన్నం, కూరగాయల వంటకాలను పరిశీలించారు. కిచెన్ రూమ్‌ను పూర్తిగా కలియ తిరిగి బియ్యం నిల్వలు, కూరగాయల స్వచ్ఛత, వంట విధానాన్ని దగ్గరగా పరిశీలించారు.



భోజనం రుచి, వాసన, పొంగింపుల స్థాయి, పరిశుభ్రతపై పలు ప్రశ్నలు వేస్తూ స్థానిక సిబ్బందిని వివరణకు పిలిచారు.
అంతేకాక, హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులు, భోజన నాణ్యత, హాస్టల్ వసతులపై సమాచారం తీసుకున్నారు. విద్యార్థులు చెప్పిన సమస్యలు, అవసరాలపై పత్రికా నూతనికంగా నోట్ చేసుకుంటూ వెంటనే సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పిల్లల ఆరోగ్యంపై ఎలాంటి నిర్లక్ష్యానికీ తావుండకూడదు. మంచి చదువుతో పాటు పోషకాహారం కూడా సమానంగా అవసరం. పిల్లలకు విషాహారం తినిపించే పరిస్థితులు ఏర్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే" అని స్పష్టం చేశారు.
తనిఖీల సమయంలో స్థానిక ప్రజలు, పాలక మండలి సభ్యులు, హాస్టల్ సిబ్బంది కూడా రాజయ్యకు తమ అభిప్రాయాలు వెల్లడించారు. విద్యార్థుల సంక్షేమం కోసం తనవంతు పాత్రలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించానని, ఇలాంటి కార్యక్రమాలు మరింత క్రమం తప్పకుండా కొనసాగుతాయని రాజయ్య వెల్లడించారు. అయన వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాచర్ల గణేష్, తాటికొండ సురేష్,చందర్ రెడ్డి,మారపల్లి ప్రసాద్,చిరంజీవి నాయక్, గుండె మల్లేష్,ఎర్ర అశోక్,ఆరూరి రవిచందర్, రాజారపు సుమన్,పట్ల రమేష్,చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యువ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బోల్లేపాక సంపత్‌ను తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పరామర్శించారు. శుక్రవారం సంపత్ నివాసానికి వెళ్లిన ఆయన, ఆరోగ్య పరిస్థితి వివరాలను తెలుసుకొని వైద్యపరమైన సూచనలు అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో క్షేమవార్తలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ననుబాల చంద్రమౌళి, గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లాల నర్సయ్య,సీనియర్ నాయకులు ఎర్ర అశోక్, పట్ల మీసా రాజయ్య, ఎర్ర వెంకటస్వామి,పట్ల మహేష్, కనుకటి రవీందర్,చింతకింది రమేష్,పట్ల రమేష్ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.






## రాచకొండ సెక్యూరిట్ కౌన్సిల్ అద్వరములో రెండోవిడత ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్

- **రాచకొండ సిపి సుధీర్ బాబు**
- **బసవతారక ఇండో క్యాన్సర్, మెడికవర్, సౌజన్య డెంటల్, డా.ఐ అగర్వాల్**

**అంబర్ పేట, తెలంగాణ ముచ్చట్లు:**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ లోని పోలీసు సిబ్బంది మొత్తం ఆరోగ్యంగా ఉండాలని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా గుర్తించి ముందస్తుగా చికిత్స చేయించు కోవాలని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ అన్నారు. దీనికోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ వారిచే ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతోందని ఆయన అన్నారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ముందస్తుగా చికిత్స తీసుకోవాలని కోరడం జరిగింది.





మే నెలలో మల్కాజిగిరి జోన్ సిబ్బందికి మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. అదేవిధం గా శుక్రవారం రోజు అంబర్ పేట హెడ్ క్వార్టర్ నందు అంబర్ పేట పోలీస్ సిబ్బందికి మరియు ఎల్బీనగర్ జోన్, మహేశ్వరం జోన్ సిబ్బందికి శుక్రవారం రోజు బసవతారం క్యాన్సర్ హాస్పిటల్, మెడికవర్, డా. ఐ అగర్వాల్, సౌజన్య డెంటల్ డాక్టర్లు పాల్గొన్నారు.
డా. కల్పన క్యాన్సర్ గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ సురేష్ రెడ్డి గుండె సంబంధించిన సమస్యలను వివరించడం జరిగింది వాటి నివారణకు ఎలా జాగ్రత్త తీసుకోవాలి. మహిళ సిబ్బందికి ముందస్తుగా క్యాన్సర్ రాకుండా ఉండే విధంగా చెకప్ లు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంపు శనివారం కూడా కొనసాగుతుంది.
ఈ కార్యక్రమంలో డిసిపి ఉషారాణి, ఉమెన్ సేఫ్టీ,డిసిపి శ్రీనివాసులు, ట్రాఫిక్, డీసీపీ శ్యాంసుందర్ సిఆర్ హెడ్ క్వార్టర్, సావిత్రి, ఆర్కే ఎస్సి చీఫ్ కో ఆర్డినేటర్, డాక్టర్ లు సరిత, అచ్యుత రావు, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు సీహెచ్ భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి మరియు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై కొనసాగుతున్న విచారణ..

(మొదటి పేజీ తరువాయి)

అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజనిజాలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు తెలుస్తోంది. నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటి వరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలిటీ సెంటర్లో నమోదు చేసుకున్న తల్లిదండ్రుల వివరాలపైనా ఆరా తీస్తున్నారు. ఎలాంటి పశ్చాతాపం లేకుండా పిల్లలను దత్తతకు అరేంజ్ చేశామని బహిరంగంగానే నమ్రత చెబుతున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలో ఖైదీగా ఉన్న డాక్టర్ నమ్రతను ఇవాళ (శుక్రవారం) పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఇవాళ్టి నుంచి ఐదు రోజులపాటు నమ్రతను గోపాలపురం పోలీసులు విచారించనున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తోపాటు పలు కేసులు నమోదు అయ్యాయి. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో సరోగసి మాటున శిశువుల విక్రయాలు, అలాగే ఇతరుల స్పర్మ్‌తో పిల్లలు పుట్టేలా చేశారనే ఆరోపణలపై డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.



## ఫలహారపు బండి ఊరేగింపు పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

- **విఠల్ నాయక్**

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఫలహారపు బండి ఊరేగింపు ఉత్సవంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ పాల్గొన్నారు. విటల్ నాయక్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డ అంగరంగ వైభవంగా ఫలహారపు బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఫలహారపు బండ్ల ఊరేగింపునకు ఉప్పల్ ప్రత్యేకంకాగా పరమేశ్వర్ రెడ్డి ఫలహారపు బండి ఊరిగింపు అంటే మరింత ప్రత్యేకమన్నారు.
ప్రజాధరణ కలిగిన పరమేశ్వర్ రెడ్డి. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అమ్మవారిని ప్రార్ధించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ పూర్ణ యాదవ్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు , మాజీ ఏయంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు జి సత్యనారాయణ, టి శ్రీహరి,శ్రీధర్ రెడ్డి, జి బాల్ రాజ్, ప్రదీప్, కృష్ణ, హరి,గౌతమ్, శ్రీకాంత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి పైపులైను లేకేజి నీ జలమండలి మేనేజర్, జె ఈ తో కలిసి పరిశీలించిన

- **నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప శ్రీవాస్ రెడ్డి**

**నాగారం, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ నియోజకవర్గం, నాగారం మున్సిపాలిటీ లో మారుతి గార్డెన్ మెయిన్ రోడ్ దగ్గర ఉన్నటువంటి మంచినీటి పైపులైను లేకేజి నీ స్థానికులతో కలిసి పరిశీలించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి. జలమండలి ఏరియా మేనేజర్ సాయి కిరణ్ గౌడ్ , జె ఈ హరీష్‌తో ఫోన్లో మాట్లాడి న వెంటనే శరవేగంతో వచ్చి పరిశీలించి అతి త్వరగ పైపు లీకేజీని సరిచేస్తామని జలమండలి మేనేజర్ సాయి కిరణ్ గౌడ్, జె ఈ హరీష్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి వెంకటరెడ్డి మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఘనపురం కొండల్రెడ్డి, మాజీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, సకినాల ప్రశాంత్ నాయుడు, గున్నాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# సిపిఐ 4 వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**

సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల గోడపత్రికను శుక్రవారం నాడు వినాయక్ నగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్ మండల కార్యదర్శి టి యాదయ్య గౌడ్ సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు సంయుక్తంగా మాట్లాడుతూ దున్నేవాడికి భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదని కార్మికుల కర్షకుల శ్రమను దోచుకుంటున్న కార్పొరేట్ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి ఎనిమిది గంటల పని దినాల అమరులోకి తెచ్చింది భాషా సంయుక్త రాష్ట్రాల ఆవశ్యకతను గుర్తించి సాధించిన పార్టీ 4 వ రాష్ట్ర మహాసభకు ప్రజలందరూ ఆర్థిక హార్దిక సహకరించి మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు షేక్ అజిత్ బి యాదగిరి ఎస్ యూసుఫ్ కే పవన్ పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు శాలువా తో సన్మానించిన

- **సిపిఎం పార్టీ ఇందిరమ్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్**

**కీసర, తెలంగాణ ముచ్చట్లు:**

కీసర పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించి శాలువాతో సన్మానించడం జరిగింద సిపిఎం పార్టీ కీసర మండల నాయకులు బంగారు నర్సింగరావు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కార్యకర్తలు సిఐటియు కీసర మండల నాయకులు మరియు జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం ఇందిరమ్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రం మరియు కమిటీ సభ్యులతో పాటు చింతకింది అశోక్, బి. వెంకటేష్, రాజు, రవి, అశ్విని మరియు లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# నూతన సీఐ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసిన

- **నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప శ్రీనివాస్ రెడ్డి**

**కీసర, తెలంగాణ ముచ్చట్లు:**

కీసర నూతన సీఐ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ పని చేసిన సీఐ శ్రీనివాస్ బదిలీ పై వెళ్లగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఆంజనేయులును కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి .ప్రవీణ్ కుమార్ సీఐ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారుల నృత్యాల మధ్య ఫలహార బండి ఊరేగింపు

**మందముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ లో మహంకాళి బోనాలను పురస్కరించుకొని గురువారం ఎంపీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజయవాడ నుండి వచ్చిన కళాకారులు పలు దేవతా మూర్తుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదే కాకుండా కాశీ నుండి వచ్చిన అఘోరాలతో ప్రత్యేక సందడి నెలకొంది. పలహార బండి ఊరేగింపు చూడడానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఫలహారం బండి ఊరేగింపు, దేవతామూర్తుల వేషాధారణ తో కళాకారుల ప్రదర్శనలతో ఉప్పల్ లోని వీధులు, ప్రధాన రహదారులపై సందడి వాతావరణం ఏర్పడింది.

# ఫలించిన ఎంపీ కడియం కావ్య కృషి




**భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు కేంద్ర ఆమోదం**

**హన్మకొండ,తెలంగాణ ఈముచ్చట్లు:**

జయశంకర్ భూపాలపల్లి పట్టణానికి ప్రత్యేక బైపాస్ రహదారి మంజూరుకు ఎంపీ కడియం కావ్య చేసిన కృషి ఫలించింది. పట్టణ అభివృద్ధి, ప్రజల భద్రత దృష్ట్యా ఈ రహదారి అత్యవసరమని ఆమె కేంద్రానికి పునరుద్ఘాటించారు. పలు మార్లు రవాణా శాఖ మంత్రిని కలిసిన ఎంపీ, సమస్యను సమగ్రంగా వివరించడంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.
భూపాలపల్లి పట్టణం మీదుగా గని, బొగ్గు, విద్యుత్ సంస్థల రవాణా జరగడం వల్ల ప్రధాన రహదారిపై ట్రాఫిక్ భారంగా మారింది. గత మూడేళ్లలో 576 ప్రమాదాలు సంభవించగా, 233 మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికార లెక్కలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని కేంద్ర మంత్రికి వివరిస్తూ, బైపాస్ రహదారి నిర్మాణం అత్యవసరమని ఎంపీ కడియం కావ్య కోరారు.
దాదాపు 250 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బైపాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించబడినవి. అందులో నిర్మాణానికి 175 కోట్లు, భూముల సేకరణకు 75 కోట్లు వినియోగించనున్నట్టు ఎంపీ తెలిపారు. ఈ నిధులను 2025–26 వార్షిక ప్రణాళికలో చేర్చాలని ఆమె కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.
ఈ మేరకు స్పందించిన కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ , ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. త్వరలో సమగ్ర ప్రణాళికా నివేదిక (డీపిఆర్) తయారుచేసి టెండర్లు పూర్తి చేస్తామని తెలియజేశారు.





नितिन गडकरी
NITIN GADKARI

मंत्री
सड़क परिवहन एवं राजमार्ग
भारत सरकार
Minister
Road Transport and Highways
Government of India

21th July, 2025
Ref. No. TS015478

Dear Dr. Kadiyam Kavya Ji,

Please refer to your DO letter dated 02.04.2025 regarding sanctioning of Bypass Road to Bhupalapally Town on Atmakur- Sironcha section of NH- 353C, Jayashankar Bhupalapally District, Telangana.

2. I have got the matter examined and would like to inform you that the bypass to Bhupalapally Town on NH-353C has been included in Annual Plan 2025-26 for the State of Telangana. Tender for engagement of DPR consultant for preparation of Detailed Project Report is being invited by my Ministry. Further action will be taken based on the outcome of DPR.

With Regards,

Yours,

(Nitin Gadkari)

Dr. Kadiyam Kavya
Hon'ble Member of Parliament (Lok Sabha)
121- Western Court Annexe Janpath,
New Delhi- 110001.

ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ…"భూపాలపల్లి పట్టణ ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు ఇది స్థిరమైన పరిష్కారం అవుతుంది. ప్రజల భద్రతను కాపాడటంతోపాటు ప్రయాణదూరం తగ్గిపోతుంది. కేంద్రం మా అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని నిధులు మంజూరు చేయడం హర్షణీయమైన విషయం," అని అభిప్రాయపడ్డారు.

# వర్షా కాలం ముందస్తు చర్యల్లో భాగంగా నాల్గవ విడత ప్రీమానుసూన్ స్పెషల్ డ్రైవ్

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**

జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అంతట కొనసాగిస్తున్న,వర్షా కాలం ముందస్తు చర్యల్లో భాగంగా నాల్గవ విడత ప్రీమానుసూన్ స్పెషల్ డ్రైవ్ కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ గాంధీనగర్, శ్రీనివాస్ నగర్, లక్ష్మీపురం, బృందావన్ కాలనీ, అరుణ్ కాలనీ, త్యాగరాయ నగర్, అయోధ్య నగర్, రుక్మిణి పూరి ప్రాంతాల యందు ఈ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్ల పైన వచ్చిన ఇసుకమేటలను, పేరుకుపోయిన చెత్తను తొలగించ డం, గ్రీన్ వేస్ట్ తొలగించడం, జరిగింది రోడ్ల వర్షానికి రోడ్లపై ఏర్పడిన గుంత ల ను పూడ్చడానికి డిప్యూటీ కమిషనర్ జగన్ సంబంధిత అధికారులను



చర్యలు తీసుకోవా ల్సిందిగా ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జగన్,సి ఎం ఓ హెచ్ పద్మజ ఈ.ఈ నాగేందర్ డి.ఈ బాలకృష్ణ ఏ.ఈ కీర్తి శ్రీ టౌన్ ప్లానింగ్ డిసిపి కృష్ణ మోహన్, యు సి డి సెక్షన్ డిపిఓ దామోదర్ రెడ్డి,పారి శుద్ధ్య విభాగము ఏ ఎం ఓ హెచ్ మధుసూదన్ రావు సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ఎంటమాలజీ ఏఈ రమేష్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.
ఈ యొక్క డ్రైవ్ ఆగస్టు 8 వరకు వివిధ వార్డుల యందు జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు. కుషాయిగూడ గవర్నమెంట్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మావతి మరియు టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు వారి పాఠశాల యందు ఈ సందర్భంగా పిచ్చి మొక్కలు తొలగించడం, చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగింది.
ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ లో భాగంగా "సఫాయి అప్నాఓ భీమారి భగాఓ" కార్యక్రమాన్ని విద్యార్థులకు తెలియజేయడం లో భాగంగా ఈ సందర్భంగా జిల్లా పరిషత్ స్కూల్ కుషాయిగూడ విద్యార్థిని విద్యార్థులకు వర్షాకాలం వచ్చే అంటూ వ్యాధుల గురించి వ్యక్తిగత పరిశుభ్రత,ఇంటిపరిశుభ్రత,టాయిలెట్ల పరిశుభ్రత, నైబర్హుడ్ వారి పరి శుభ్రత ,నీటి వనరుల పరిశుభ్రత విషయమై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
పారిశుద్ధ్య సిబ్బందితోపాటు అంటువ్యాధులు ప్రబలకుండా వర్షాకాలంలో వర్షపు నీటి వలన ఎదుర్కొనే ముంపు ప్రాంతాలను ముందే గుర్తించి వర్షాకాలంలో ప్రభలే అంటు వ్యాధులను ముందస్తుగా అరికట్టేందుకు ఈ ఈ కార్యక్రమం జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ జగన్ తెలియజేశారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా,బలోపేతం చేయాలి

- **రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్**

**మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు:**

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నీ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుంట్లూరు వద్ద మదర్ డెయిరీ ప్రాంతాన్ని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ పాల్గొని వాహనాలను తనిఖీ చేశారు.
అనంతరం అధికారులతో కలిసి పోలీసు పెట్రోలింగ్ చేస్తూ, స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి, పెట్రో కార్లు, బ్లూ కోల్ట్స్ పర్యవేక్షణ, ఆకస్మిక వాహన తనిఖీలు, మహిళా పోలీస్ సిబ్బంది సైకిల్ పెట్రోలింగ్ కార్యక్రమం వంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలపై ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా డయల్ 100 అత్యవసర సేవలు, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, లోన్ యాప్ మోసాలు, మాదకద్రవ్యాల






వ్యతిరేక సందేశాలు, మహిళా భద్రతా చర్యలు, చైన్ స్నాచింగ్ మరియు మొబైల్ దొంగతనాల నివారణ, సైబర్ మోసాల అవగాహన, రోడ్డు భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రజలకు సిపి అవగాహన కల్పించారు.
అనంతరం కోలన్ శివరెడ్డి నగర్‌లోని సీనియర్ సిటిజన్ బురగడ్డ అనంతాచార్యులు నివాసాన్ని సందర్శించి వారితో కొద్దిసేపు ముచ్చటించారు. సీనియర్ సిటిజన్ల పట్ల పోలీసులు చూపిస్తున్న శ్రద్ధను ఆయన అభినందించారు. హయత్‌నగర్ పోలీసులు చేపడుతున్న సైకిల్ పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ పర్యవేక్షణ, ఆకస్మిక వాహన తనిఖీలు వంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నేరాల నిరోధకతకు మరియు గుర్తింపుకు దోహద పడుతున్నాయని కమిషనర్ ప్రశంసించారు.

# లే అవుట్ లోని ఖాళీ స్థలం కబ్జా?


- **పట్టించుకోని దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులు**

**దమ్మాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాల్‌లో గల ఓ లే అవుట్ లోని ఖాళీ స్థలం కబ్జాకి గురవుతోంది. సామాజిక కార్యక్రమాల కోసం వినియోగించా ల్సిన లేఔట్ లోని ఖాళీ స్థలాన్ని పక్కనే ఉన్న ప్లాట్ యజమాని ఆక్రమించి అక్రమంగా నిర్మాణం చేపడుతుంటే మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.
మున్సిపల్ పరిధిలోని చీర్యాల సర్వే నంబర్ 166లేఅవుట్‌లో ప్లాట్ నెంబర్ 111పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా జి+2 నిర్మాణం చేపడుతున్నారని కాలనీ వాసులు తెలిపారు.
సామాజిక అవసరాల కోసం వినియోగించాల్సిన లేఅవుట్ ఖాళీ స్థలాలను పరిరక్షించాల్సిన మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణం విషయమై, దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులకు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు మండిపడుతున్నారు. ధర్మ బోధన చేయాల్సిన అర్చకుడే అక్రమ నిర్మాణం చేపడుతుంటే అధికారులు ఏం




చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సామాజిక అవసరాల కోసం వినియోగించవలసిన విలువైన ఖాళీ స్థలాన్ని కాపాడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.





# టిఎంజెఎఫ్ రాష్ట్ర మహాసభకు డాక్టర్ తాటికొండ రాజయ్యకు ఆహ్వానం

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరమ్ (టిఎంజెఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభను ఆగస్టు 12న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించనున్న నేపథ్యంలో... టిఎంజెఎఫ్ ప్రతినిధులు శుక్రవారం తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్యను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని మహాసభలకు ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను మహాసభల్లో పాల్గొని, మాదిగ జర్నలిస్టులకు మార్గదర్శకత్వం అందించాలని కోరారు. సంఘ బలికరణ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలు ప్రత్యేకంగా నిలవనున్నాయని తెలిపారు.






ఆహ్వానం అందజేసిన వారిలో టిఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ పాల్గొన్నారు.

# హరికిషన్ సింగ్ సుర్జిత్ 17 వర్ధంతి నివాళి చిత్రపటానికి పూలమాల

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీన ఉదయం 11:30 గంటలకు కమలానగర్ జిల్లా పార్టీ ఆఫీసులో హరికిషన్ సింగ్ సుర్జిత్ 17 వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. జిల్లా పార్టీ సీనియర్ నాయకులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. జిల్లా పార్టీ కమిటీ సభ్యులు ఎన్ శ్రీనివాస్ , జిల్లా పార్టీ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న శోభ హరికిషన్ సింగ్ సుర్జిత్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెడ్ సెల్యూట్ తెలిపారు. సీనియర్ నాయకులు గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రభావంతమైన కృషిచేసి, కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పునాది పురుషులైన నవరత్నాలలో హరికిషన్ సూర్జిత్ కీలకమైన స్థానంలో నిలిచారని చెప్పారు.




భారతదేశ రాజకీయాలలో ప్రభావితమైన నాయకుడిగా నిలిచారు. బిజెపి మతోన్మాద రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా సెక్యులర్ పార్టీలను కూడగట్టి నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ లను నిర్మించి రాజకీయాల్లో దేశాన్ని పరిపాలించే విధంగా ప్రధాన భూమిక నిర్వహించారని చెప్పారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలతో అనుబంధాన్ని ఏర్పరచుకొని భారత కమ్యూనిస్టు ఉద్యమానికి వన్నె తెచ్చారని చెప్పారు. కార్మిక నాయకులు కేకే ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ బాల్య దశలోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారు అని చెప్పారు. సుభాష్ చంద్రబోస్ లాంటి విప్లవ యోధులను, సర్దార్ భగత్ సింగ్ యువ నాయకుల ఆదర్శాలను తీసుకొని పోరాడారు అని చెప్పారు. తర్వాత కాలంలో కమ్యూనిస్టు భావాలతో ప్రేరేపితుడై కమ్యూనిస్టుగా రూపొందారని చెప్పారు.

భారతదేశ రాజకీయాలలో బలీయమైన ముద్రను వేసిన గొప్ప నాయకుడు అని చెప్పారు. నేటి పరిస్థితుల్లో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాటాలు చేయాలని చెప్పారు. యువజన నాయకుడు బాబురావు కమిటీ సభ్యులు ఎన్ శ్రీనివాస్ ప్రసంగించారు. చివరగా సభ్యులందరూ చిత్రపటానికి పూలను వేసి రెడ్ సెల్యూట్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, గౌసియా, శోభ, బాబురావు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఎస్ఐ రాంరెడ్డి కి అభినందన

- **క్రమ శిక్షణ పాటిస్తూ...కుటుంబ సభ్యులతో విశ్రాంత జీవితం సంతోషంగా గడపాలి**
- **వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు**

**వనపర్తి తెలంగాణ ముచ్చట్లు:**

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు అన్నారు. పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాంరెడ్డిని డిఎస్పి వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పెద్దమందడి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏఎస్ఐ రాంరెడ్డి పదవి విరమణ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పదవి విరమణ వీడుకోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... 35 సంవత్సరాలుగా రాంరెడ్డి పోలీస్ శాఖలో ఉద్యోగ నిర్వహణలో ఎలాంటి పని ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమని అన్నారు. పదవి విరమణ పొందిన సిబ్బందికి పోలీస్ శాఖ ఎల్లప్పుడు సహాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. రాంరెడ్డి పోలీస్ శాఖలో చేసిన సేవలు మరువలేనిది అని రాంరెడ్డి నీ అభినందించారు.డి.ఎస్.పి గుర్తు చేశారు. పెద్దమందడి ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఏఎస్ఐ రాంరెడ్డి నీ ఘనంగా సన్మానించారు. విశ్రాంత జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవితం గడపాలని సూచించారు. శివకుమార్ మాట్లాడుతూ.. పదవి విరమణ అనంతరం సమాజానికి సేవలందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి జె. వెంకటేశ్వర్ రావు, కొత్తకోట ఎస్ఐ ఆనంద్, పెద్దమందడి ఎస్ఐ ఈ. శివకుమార్, ఏఎస్ఐ బుచ్చన్న, హెడ్ కానిస్టేబుళ్లు ఆవులయ్య, రాజేందర్ రెడ్డి, దామోదర్, వెంకటస్వామి, లక్ష్మప్ప, కానిస్టేబుళ్లు అస్కాని బాలరాజు, శివరాములు గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, ఆనంద్, వెంకటేష్, చంద్రశేఖర్, నరేష్, రాకేష్, శ్రీనివాస్, భూపాల్ యాదవ్, రాధా, సాధికా బేగం, గ్రామస్తులు టైలర్ రవి, రాంరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# భవాని నగర్ లో రెండేళ్లుగా ఆలస్యమైనా బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం

- **బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలు తొలగింపు**
- **నెమలి అనిల్ కుమార్**

**మల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

మల్లాపూర్ డివిజన్ భవాని నగర్ కాలనీలో కొద్దిరోజుల ముందు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా వెలువడిన సమస్య లో ప్రధాన సమస్యగా కాలనీ కమాన్ వద్దా రెండేళ్ల ముందు శంకుస్థాపన చేసిన బాక్స్ డ్రైన్ పనులు ఇంకా మొదలు కాకపోవడం తో కాలనీ ప్రజలు ఇబ్బంది పడ్తున్న విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.

తద్వారా కార్యనిర్వాహక ఇంజనీర్ నాగేందర్ ని జులై 16న నెమలి అనిల్ బృందం కలిసి వినతి పత్రాన్ని అందచేసిన విషయం తెలిసిందే,వెంటనే స్పందించిన అధికారులు శుక్రవారం రోజు బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించి పనులను ప్రారంభించడం జరిగింది,

ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎలక్ట్రికల్ నాగరాజ్ ,భవాని నగర్ కాలనీ అడ్వైసర్ శ్రీమన్నారాయణ ,వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ ,నాయకు లు నెమలి సురేష్ ,సురేష్ గౌడ్ ,పైళ్ల శ్రీనివాస్ ,సురేష్ ,పవన్ , రంజిత్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ

**-- కాంగ్రెస్ నాయకులు మద్దిర శ్రీశైలం**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామం లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి ఆదేశాల మేరకు ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మద్దిర శ్రీశైలం మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులేని నిరుపేదలకు రేషన్ కార్డు ఇస్తామని, ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన హామీని నెరవేర్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ప్రజా పాలనలో మాకు రేషన్ కార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి కి లబ్ధిదారులు పూజిత, కొంకల శిరీష మాధవి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య మధిర శ్రీశైలం,పాపిరెడ్డి, చందు, కొంకలి నరేష్, కృష్ణ,శివమల్లయ్య భాస్కర్ రెడ్డి, డీలర్ లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.






# మానవ హక్కుల కమిషన్‌కు వినతి మహిళా కార్పొరేటర్‌లు రక్షణ కల్పించాలని

- **కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్**

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్ కోటీ లో ని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కార్యాలయం లో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళా కార్పొరేటర్లు మానవ హక్కుల కమిషన్ కు ఆశ్రయించి రక్షణ కల్పించాలని కోరడం జరిగింది.

గత కొంతకాలంగా మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మరియు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ తో పాటు కొంతమంది కాంగ్రెస్ నాయకులు తమపై దృశప్రచారం చేస్తూ తప్పుడు పోస్టు సోషల్ బ్యానర్ లో పెడుతున్నారని వాళ్లపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ కు కోరడం జరిగినది.

కార్పొరేటర్ లు తెలిపారు అలాగే బోనాల చెక్కుల పంపిణీ ఘటనలో తమపై దాడికి పాల్పడ్డ వారిని పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకొని అల్వాల్ సీఐ మరియు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు కార్పొరేటర్ లు మేకల సునీత రాము యాదవ్ మరియు డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి అలాగే వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత కిషోర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, బైరూ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన సీఐ ని కలిసిన ఎంఆర్పిఎస్ మండల పార్టీ నాయకులు

**కీసర, తెలంగాణ ముచ్చట్లు:**

కీసర మండల్ కీసర పోలీస్ స్టేషన్ నూతన సిఐ ఆంజనేయులు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కీసర మండల నాయకులు. సీఐ ని కలిసిన వారిలో కీసర మండల మాజీ ఎంపిపి సుజాత రామారాం, కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కీసర మండల ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షులు బక్కని కుమార్ . కీసర మండల అంబేద్కర్ సంఘం మాజీ ఉపాధ్యక్షులు, ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి గంగి ఆంజనేయులు.

**మేడ్చల్ నియోజక వర్గం జర్నలిస్ట్ యూనియన్ ప్రధానకార్యదర్శి,**

సూర్య రిపోర్టర్ కర్రె గణేష్ మరియు కీసర మండల ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి తాళ్ళ కిరణ్ మరియు కీసర మండల అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి గంగి సుధాకర్. చిర్యాల్ గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బండారి నర్సింగరావు , గరుగుల శివ కుమార్, కరుణాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సిఐ ని కలిసిన బిజెపి పార్టీ మండల నాయకులు

**మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్**

**కీసర, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ నియోజకవర్గం లో కీసర. మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో కీసర మండల పోలీస్ స్టేషన్ నూతనంగా బదిలీపై వచ్చిన కీసర పోలీస్ స్టేషన్ నూతన సిఐ ఎ.ఆంజనేయులు ని మర్యాద పూర్వకంగా కలిశారు శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, రాగుల అశోక్ ముదిరాజ్, బోడ శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శిలు నల్ల వెంకటరెడ్డి, అబ్ర బోయిన నాగరాజ్, ముదిరాజ్ ,అన్నోజిగూడ మల్లారెడ్డి, అబ్ర బోయిన జగన్ ముదిరాజ్ గోసుల శ్రీనివాస్,కోల మల్లేష్ యాదవ్, దొంకెని రమేష్ గౌడ్,పండుగ మురళి,ముదిరాజ్ దుర్గం వేణు యాదవ్, రవీందర్ యాదవ్, లక్ష్మణ్, కోల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# 70 దేశాలకు అధిక టారిఫ్‌తో షాకిచ్చిన ట్రంప్

- **పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసిన ట్రంప్**
- **10 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలను పెంచిన ట్రంప్**
- **భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్**
- **పాకిస్థాన్‌కు 29 శాతం నుంచి 19 శాతానికి తగ్గింపు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధిక సుంకాలను విధిస్తూ దాదాపు 70 దేశాలకు షాక్ ఇచ్చారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టారిఫ్‌ను తగ్గిస్తూ ఆశ్చర్యకర నిర్ణయం తీసుకున్నారు. 10 శాతం నుంచి 41 శాతం వరకు పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. సిరియాపై అత్యధికంగా 41 శాతం టారిఫ్ విధించారు. వివిధ దేశాలపై టారిఫ్‌ను భారీగా పెంచారు. కెనడా నుంచి వచ్చే దిగుమతులపై సుంకాన్ని 25 శాతం నుంచి 35 శాతానికి పెంచారు. బ్రెజిల్‌పై ప్రస్తుతం ఉన్న పది శాతానికి 40 శాతాన్ని జత చేశారు. భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్, పాకిస్థాన్‌పై పది శాతం తగ్గించారు. ఆ దేశంపై 29 శాతంగా ఉన్న పన్నును 19 శాతానికి తగ్గించారు. జాబితాలో లేని దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై 10 శాతం సుంకం ఉంటుందని ట్రంప్ ఉత్తర్వుల్లో వెల్లడిరచారు. పరస్పర సుంకాలను సవరించడానికి, వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆగస్టు 1 వరకు ట్రంప్ గడువు ప్రకటించారు. ఈ సవరించిన టారిఫ్‌లు ఏడు రోజుల్లో అమల్లోకి రానున్నాయి. భారత్, కెనడా దేశాలకు చెందిన దిగుమతులపై విధించిన టారిఫ్ మాత్రం నేటి నుంచి అమల్లోకి వస్తుందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

# నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల

- **ఆగస్టు 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ**
- **సెప్టెంబర్ 9న నూతన ఉప రాష్ట్రపతి కోసం ఎన్నిక**
- **అదే రోజు లెక్కింపు.. ఫలితాల ప్రకటన**




నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయగా, దానిని రాష్ట్రపతి ఆమోదించడంతో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆగస్టు 7న నోటిఫికేషన్ విడుదల, 21న నామినేషన్ దాఖలుకు చివరి తేదీ, 22న స్క్రూటినీ ఉంటుంది. ఆగస్టు 25వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉంటుంది. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేసినట్లు ఆయన రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు.

# 100 రోజుల్లో 12 మంది ఉగ్రవాదులు హతం

- **12 మంది ఉగ్రవాదుల్లో ఆరుగురు పాకిస్థాన్ ఉగ్రవాదులు**
- **ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరం చేసిన భద్రతా దళాలు**
- **వరుస ఆపరేషన్లలో పలువురు ఉగ్రవాదులు హతం**

పహల్గామ్ ఉగ్రదాడి జరిగి 100 రోజులు అవుతోంది. ఈ సమయంలో భారత భద్రతా బలగాలు 12 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. పహల్గామ్ దాడి అనంతరం భద్రతా బలగాలు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను ముమ్మరం చేశాయి. వరుస ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాదులను హతమారుస్తున్నాయి. ఈ 100 రోజుల్లో భద్రతా బలగాలు హతమార్చిన ఉగ్రవాదుల్లో ఆరుగురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నారని సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. మిగిలిన ఆరుగురికి జమ్ముకశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడులతో సంబంధం ఉందని పేర్కొన్నాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడి అనంతరం ఎన్ని ఆపరేషన్లు జరుగుతున్నాయో చెప్పడం కష్టమని, జమ్ముకశ్మీర్‌లోని అన్ని యూనిట్లు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడిరచినట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి జరిగింది. మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. నాటి నుంచి ఆపరేషన్‌లు కొనసాగుతున్నాయి. ఇటీవల ఆపరేషన్ మహదేవ్‌లో పహల్గామ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు హతమయ్యారు. ఆపరేషన్ శివశక్తిలో మరో ఇద్దరు మృతి చెందారు.



# అమెరికాకు కోలుకోలేని దెబ్బ

- **ఖీ-35 యుద్ధ విమానాలను కొనుగోలుకు భారత్ నిరాకరణ**



భారత్‌పై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పిడుగు వేశారు. పాతిక శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి అనేక కారణాలు చెబుతున్నా.. అక్కసుతోనే ఈ టారిఫ్‌లు వేశారన్నది సుస్పష్టం. బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగులాంటి టారిఫ్‌ను సంధించారు. ఇది ప్యూర్ మైండ్‌గేమ్‌తో తీసుకున్న డెసిషన్. దీంతో భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది.

ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్‌అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈలోగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 7 నుండి ఈ సుంకాలు అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నివేదిక ప్రకారం, అమెరికాకు ఖీ35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి భారత్ నిరాకరించింది.

అమెరికన్ ఉత్పత్తుల కొనుగోలును వేగవంతం చేయాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అమెరికా నుండి అదనపు రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం లేదని అధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఖీ35 స్టీల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోలుపై ఆసక్తి లేదని భారత్ అమెరికాకు తెలియజేసిందని పేర్కొంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 2025లో అమెరికాను సందర్శించారు. వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిశారు. ఈ సందర్భంగా, ట్రంప్ భారతదేశానికి ఖీ35 యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకొచ్చారు. అయితే దేశీయంగా రక్షణ పరికరాల ఉమ్మడి రూపకల్పన, తయారీపై దృష్టి సారించిన భాగస్వామ్యాలపై భారత ప్రభుత్వం ఎక్కువ ఆసక్తి చూపుతుందని అధికారులు తెలిపారు. దీనిపై భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించలేదు. ఆగస్టు 1 నుండి భారతదేశం నుండి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. రష్యా నుండి దిగుమతులకు శిక్షాత్మక చర్యగా భారతదేశంపై జరిమానాను కూడా విధించారు. ఇది 25 శాతం సుంకం నుండి వేరుగా ఉంటుంది. భారతదేశం సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నందున అమెరికా భారతదేశంతో సాపేక్షంగా తక్కువ వాణిజ్యం చేసిందని ట్రంప్ భావిస్తున్నారు.

భారతదేశంపై డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన తర్వాత, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. సుంకాల ప్రభావాలను అంచనా వేస్తున్నామని, జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడానికి, ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పియూష్‌గోయల్ అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవస్థాపకులు, ఎగుమతిదారులు, పరిశ్రమలోని అన్ని వాటాదారుల రక్షణ, ప్రోత్సాహానికి మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతనిస్తుందని పియూష్ గోయల్ పార్లమెంటులో స్పష్టం చేశారు.

# మతమార్పిడి ఆరోపణలపై కేరళ నన్స్ అరెస్ట్

- **అరెస్ట్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది**



ఛత్తీస్‌ఘఢ్‌లో కేరళ నన్స్ అరెస్ట్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. దుర్గ్ రైల్వేస్టేషన్‌లో జూలై 25న కేరళకు చెందిన ఇద్దరు నన్స్, సిస్టర్ ప్రీతి మేరీ, ఇంకా సిస్టర్ వందన ఫ్రాన్సిస్‌లను ఛత్తీస్‌ఘడ్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మానవ అక్రమ రవాణా, బలవంతపు మతమార్పిడి ఆరోపణలపై ఈ అరెస్టులు జరిగాయి. అయితే, ఈ ఘటన ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశమైంది. పార్లమెంటు వెలుపల సైతం కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సహా పులువురు రాజకీయ నేతలు ప్లకార్డులు చేతబట్టి నిరసనలకు దిగారు. అటు, కేరళ వ్యాప్తంగా క్రిస్టియన్ వర్గాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. ఛత్తీసగఢ్‌లో అరెస్టు చేసిన ఇద్దరు కేరళ నన్స్ లను విడుదల చేసేలా జోక్యం చేసుకోవాలని కోరుతూ డీఎంకే ఎంపీ విల్సన్ .. కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజులకు లేఖ రాశారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ రైల్వేస్టేషన్ సమీపంలో ముగ్గురు గిరిజన యువతులతో కలిసి ప్రయాణిస్తున్న నన్స్‌ను బజరంగ్ దళ్ సభ్యులు అడ్డుకున్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, మతమార్పిడి చేస్తున్నారని నన్స్ మీద బజరంగ్ దళ్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వీరిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సదరు యువతులు స్వచ్ఛందంగా ఉద్యోగ అవకాశాల కోసం కేరళకు వెళ్తున్నారని, వారి దగ్గర చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లు కూడా ఉన్నాయని నన్స్ వాదించారు. అయినప్పటికీ, ఈ ఆరోపణల ఆధారంగా నన్స్‌ను అరెస్టు చేసి, దుర్గ్ సెంట్రల్ జైలులో ఉంచారు. దీంతో నన్స్ అరెస్టులు అటు, కేరళలోనూ, దేశ రాజధాని ఢల్లీలోనూ తీవ్ర నిరసనలకు దారితీశాయి. పార్లమెంటు వెలుపల వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ సహా పలువురు ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. కేరళ నన్స్‌పై తప్పుడు కేసులు బనాయించారని.. వారిని అన్యాయంగా కొట్టి, అరెస్టు చేశారని ఆరోపిస్తున్నారు. ఇది సరైంది కాదని ప్రియాంక గాంధీ మీడియాతో అన్నారు. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ దుర్గ్ జైలులో నన్స్‌ను పరామర్శించి, ఈ అరెస్టులను చట్టవిరుద్ధమని ఖండిరచారు. అవాస్తవ ఆరోపణలతో నన్స్‌ను జైలులో ఉంచారు. బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ ప్రోత్సాహంతో ఇలాంటి అరెస్టులు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. తెలంగాణ తమిళ క్యాథలిక్ సభ కూడా ఈ అరెస్టులను వ్యతిరేకిస్తూ సికింద్రాబాద్‌లో శాంతి ర్యాలీ నిర్వహించింది. సమాజ సేవ చేస్తున్న నన్స్‌ను చట్టవిరుద్ధంగా అరెస్టు చేయడం సరికాదు.. ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అంటూ ర్యాలీలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. కేరళ ఎంపీ శశిథరూర్ కూడా ఈ అంశాన్ని పార్లమెంట్ లో లేవనెత్తారు. తక్షణమే కేరళ నన్స్ ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# డిజిటల్ అరెస్ట్ ఉచ్చులో మహిళా డాక్టర్..

- **ఏకంగా రూ.19 కోట్ల రూపాయలను కాజేశారు**



టెక్నాలజీ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో.. నష్టాలు అన్నే ఉన్నాయి. గత కొంత కాలంగా స్కామ్‌లు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రజలను భయపెట్టి వందల కోట్ల రూపాయలను సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారు. గత కొంతకాలంగా డిజిటల్ అరెస్ట్ స్కామ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. తాజాగా గుజరాత్‌లోని గాంధీనగర్‌కు చెందిన ఓ మహిళా డాక్టర్ సైబర్ మోసానికి గురయ్యారు. ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు ఏకంగా మూడు నెలలుగా సైబర్ నేరస్థులు ఆమెను డిజిటల్ అరెస్టులో ఉంచి.. ఏకంగా రూ.19 కోట్ల రూపాయలను కాజేశారు. మార్చి 15న సైబర్ నేరగాళ్లు మహిళా డాక్టర్‌కు ఫోన్ చేసి అతడి ఫోన్‌లో అభ్యంతరకరమైన కంటెంట్ ఉందని భయపెట్టారు. తమకు సహకరించకపోతే, ఫోన్ కనెక్షన్ డిస్‌కనెక్ట్ చేయడంతో పాటు మనీలాండరింగ్ కేసులో ఇరికిస్తాని బెదిరించారు. ఎస్ఐ, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో సహా ఎంతో మంది పేర్లతో కాల్స్ చేస్తూ డాక్టర్‌ను ట్రాప్ చేశారు. చివరకు వారి ఒత్తిడి తట్టుకోలేక ఆమె ఏకంగా రూ.19కోట్లను ట్రాన్స్‌ఫర్ చేసింది. అంతటితో వేధింపులు ఆగకపోవడంతో బంగారం తాకట్టు పెట్టి మరీ డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసింది. ఏం పని చేసిన, ఎక్కడికెళ్లినా తమకు చెప్పాలంటూ భయపెట్టేవారు. అయితే సడెన్‌గా కాల్స్ ఆగిపోవడంతో ఆమెకు డౌట్ వచ్చి జరిగిన విషయం బంధువులకు చెప్పింది. ఆ తర్వాత సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. డిజిటల్ అరెస్ట్‌లో ఇదొక విధానమని పోలీసులు అనుమానిస్తున్నారు. సూరత్‌లో ఓ నెరస్థుడిని అరెస్ట్ చేశారు. అతడి ఖాతాలో రూ.కోటి రూపాయలు ఉన్నట్లు పోలీసలు గుర్తించారు. అతడిని విచారించిన పోలీసులు.. ముఠాలోని మిగితా సభ్యుల కోసం గాలిస్తున్నారు.

# భారత్‌పై ట్రంప్ వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ సమర్థన

- **భారత్, రష్యా ఆర్థిక వ్యవస్థలు పతనమయ్యాయన్న ట్రంప్**
- **ట్రంప్ నిజం చెప్పారంటూ రాహుల్ గాంధీ సమర్థన**
- **రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో విభేదించిన శశిథరూర్, కార్తి**




భారత్, రష్యా సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడాన్ని సొంత పార్టీకి చెందిన ఎంపీ శశిథరూర్ తప్పుబట్టారు. రాహుల్ వ్యాఖ్యలతో తాను విభేదిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. వాణిజ్య ఒప్పందాల గురించి మాట్లాడుతూ, భారత్‌రష్యా ఆర్థిక వ్యవస్థలు ఇప్పటికే పతనమయ్యాయని, వాటిని మరింత దిగజార్చుకోవద్దని ట్రంప్ వ్యాఖ్యనించారు. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ ట్రంప్ వాస్తవం చెప్పారంటూ రాహుల్ గాంధీ సమర్థించారు. రాహుల్ గాంధీ తీరుపై అధికార పక్షం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు సొంత పార్టీ నేతల నుంచి ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు. ట్రంప్‌ను రాహుల్ గాంధీ సమర్థించడంపై పార్లమెంటు వెలుపల మీడియా ప్రశ్నించగా, థరూర్ కొట్టిపారేశారు. భారత ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో అందరికీ తెలుసని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో ఎంపీ కార్తి చిదంబరం కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో విభేదించారు. ట్రంప్ సంప్రదాయేతర రాజకీయ నాయకుడంటూ చురకలు అంటించారు.



# ఇది పిచ్చి మొక్క అనుకుంటున్నారా?

మన దేశంలో చాలా రకాల ఔషధ గుణాలు ఉన్న మొక్కలు ఉన్నాయి. ప్రకృతి ప్రసాదించిన ఈ మొక్కల గురించి చాలా మందికి తెలియదు. కానీ తెలిసిన వారు మాత్రం ఉపయోగిస్తుంటారు. ఇక నాటు వైద్యం, ఆయుర్వేదం, ఇతర సంప్రదాయ వైద్య పద్ధతుల్లో ఈ మొక్కలనే ఉపయోగిస్తారు. ఇలాంటి వాటిలో ముఖ్యమైనది గుంటగలగర మొక్క. పొలం గట్టున, నీటి కాలువల పక్కన ఉండే ఈ మొక్కకు చిన్నగా తెల్లని పూలు వస్తాయి. దీన్ని భృంగరాజ్ అని పిలుస్తారు కూడా. ఈ ఆకులతో తయారు చేసిన నూనెతో జుట్టు రాలడం అరికట్టవచ్చు. ఒత్తుగా, నల్లగా పెరగడానికి కూడా ఉపయోగపడుతుంది ఈ మొక్క. ఇందులో విటమిన్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకు రసం మొఖం ముడతలకు, మచ్చలకు, వృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. నూనెలతో కలిపి పొడిగా చేసి చర్మ వ్యాధులు, అలెర్జీలకు చికిత్సగా ఉపయోగించవచ్చును. అందుకే ఈ ఆకులకు, పొడికి ఫుల్ డిమాండ్ ఉంటుంది. శరీరం మొత్తానికి ఈ ఆకు మేలు చేస్తుంది. కాలేయం.. గుంటగలగర ఆకు లివర్ టానిక్ గా పని చేయడంలో ముందుంటుంది. కాలేయ సంబంధిత సమస్యలను కూడా పోగొడుతుంది ఈ ఆకు. కాలేయ వ్యాపు, పచ్చకామెర్లు, ఫ్యాటీ లివర్ వ్యాధులను నయం చేస్తుంది. ఆకలి కూడా పెంచుతుంది. రోగనిరోధక శక్తి..ఈ ఆకును మూడు నుంచి నాలుగు నెలల పాటు తింటే రోగనిరోధక శక్తి అమాంతం పెరిగిపోతుంది. తేలికపాటి ఆహారం తిన్న తర్వాత రెండు సార్లు ప్రతి రోజు తినాలి. ఒక టీస్పూన్ భృంగరాజ్ చూర్ణాన్ని ఒక గ్లాసు పాలతో కలిపి సేవించవచ్చు. చర్మ సంబంధ వ్యాధులు కూడా తగ్గుతాయి. ఈ ఆకు నూనెను రాసుకోవడం వల్ల మొటిమలు తగ్గే ఆస్కారం కూడా ఉంటుంది

# ఈ ఆకు కూర ఎన్నో రోగాలకు దివ్యౌషధం..



ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మంచివి. అదేవిధంగా కాలే కూడా ఎన్నో ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఇందులో ఆరు రకాల విటమిన్లు మిలితమై ఉన్నాయి. విటమిన్ బీ6, విటమిన్ బీ 9, విటమిన్ బీ 2 విటమిన్ ఏ, సీ, కే లు పుష్కలంగా లభిస్తాయి. లింఫోసైట్స్, ఫాగోసైట్స్ అని పిలిచే తెల్ల రక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది ఈ ఆకుకూర. ఇదొక క్యాబేజీ కుటుంబానికి చెందినది. ఒక కప్ప లేదా 21 గ్రాముల ముడి కాలేలో కార్బోహైడ్రేట్స్ ఒక గ్రాము, ఫైబర్ ఒక గ్రాము, విటమిన్ కె లు లభిస్తాయి. విటమిన్ సీ ఏకంగా కాలే నుంచి 22 శాతం పొందవచ్చు. మాంగనీస్ ఏ 6 శాతం, రిబోఫ్లావిన్ 5 శాతం, కాల్షియం 4 శాతం పొందవచ్చు. కాలే లోని కొన్ని పోషకాలు జీర్ణవ్యవస్థలోని పిత్త ఆమ్లాలను బంధిస్తాయట. రక్తప్రవాహంలో గ్రహించకుండా నిరోధిస్తాయి. దీనివల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీన్ని పౌడర్ చేసుకొని వాడినా కూడా మంచి ఫలితాలను ఇస్తుంది. 8 వారాలు ప్రతి రోజు 14 గ్రాముల కాలే పౌడర్ ను తీసుకుంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. రక్తపోటు, చక్కెర స్థాయిలు, బెల్లీ ఫ్యాట్ లు నియంత్రణలో ఉంటాయి. క్యాన్సర్ కణాలపై వ్యతిరేకంగా పోరాడుతుంది కాలే. సల్ఫోరాఫేన్ అనే కౌంపౌండ్ ఉంటుంది కాబట్టి క్యాన్సర్ కణాలను ఏర్పడకుండా చూస్తుంది. ఇండోల్-3- కార్బినోల్ కూడా ఉంటుంది. ఇది కూడా క్యాన్సర్ ను అడ్డుకుంటుంది. ఫైబర్ తో పాటు వాటర్ కంటెంట్ ఫుల్ గా ఉంటుంది. ఇవి జీర్ణక్రియను పెంచుతుంది. మలబద్ధకం, పొట్ట ఉబ్బరం, అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది కాలే. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియం వంటివి ఉంటాయి కాబట్టి అనేక రకాల బెనిఫిట్స్ అందుతాయి.

# చెమట పట్టడం మంచిదేనా?



ఎండాకాలం వచ్చినా, ఏదైనా కష్టమైన పని చేసినా వెంటనే చెమట వస్తుంటుంది. కొన్ని సార్లు ఈ చెమట స్మెల్ వల్ల ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎండలో పనిచేస్తే ఈ చెమట బారిన పడకతప్పదు. ఇక కష్టమైన పని చేసినా ఈ చెమట ఇబ్బంది పెడుతుంది. ఇంతకీ చెమట పట్టడం మంచిదా? కాదా? చెమట వల్ల ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఎందుకు చెమట పడుతుంది? అనే వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం. చర్మం తనలో ఉండే రక్తంలోని వ్యర్థాలను చెమట రూపంలో బయటకు పంపుతుంటుంది. చెమట ఎక్కువ పట్టేవారికి అందులో లవణాలు, పనికి రానీ వ్యర్థపదార్థాలను, ట్యాక్సిన్స్ ను చర్మంలోనికి పంపిస్తుంది శరీరం. ఈ చర్మం నుంచి చెమట రూపంలో బయటకు వస్తాయి వ్యర్థాలు. ప్రతి రోజు లీటర్ నుంచి 2 లీటర్ల చెమట పడితే ప్రతి రోజు శరీరంలో ఉండే వ్యర్థాలు బయటకు వెళ్లిపోతుంటాయి. ఎవరికి అయితే చెమట పట్టకుండా ఉంటుందో వారికి ఈ వ్యర్థాలు, లవణాలు చర్మ రంధ్రాల్లో పేరుకుంటాయి. చెమట రాకపోతే లోపలనే వ్యర్థాలు పెరిగి, టాక్సిన్స్ పెరిగి, కాలుష్యం ఎక్కువ అవుతుంటుంది. దీనివల్ల అనారోగ్యాలు తలెత్తుతాయి. అందుకే ఎంత చెమట పడితే అంత మంచిది అంటారు వైద్యులు. మన శరీరంలో ఉండే వ్యర్థాలను బయటకు పంపించే అతిపెద్ద అవయవం చర్మం. ఈ చర్మం వల్లనే చాలా రోగాల నుంచి కాపాడుకుంటున్నాం. మరి మీకు కూడా చెమట వస్తుందా లేదా? చెమట రావడానికి చాలా మంది ఉదయం వర్కౌట్స్ కూడా చేస్తుంటారు. అందుకే మీరు ఏసీలో కూర్చుని పనిచేస్తుంటే రేపటి రోజు మీ ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుందని గుర్తుపెట్టుకోండి. అందుకే వెంటనే చెమట వచ్చే పనులు కొన్ని అయినా చేయండి. అలవాటు చేసుకోండి. లేదంటే మార్నింగ్ వాక్, జాగింగ్, వ్యాయామం చేయండి.



# పాలకూర, టమాట తింటే కిడ్నీలో రాళ్లు పెరుగుతాయా?

ఆకుకూరలు, కూరగాయలు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి వల్ల శరీరానికి ఎన్నో పోషకాలు, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ అందుతాయి. తద్వార శరీరాన్ని వ్యాధుల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. కానీ కొందరు ఆకుపచ్చని కూరగాయల కంటే ఎక్కువ రెస్టారెంట్లు, హోటల్స్ నుంచి ఆర్డర్స్ పెట్టుకొని ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. మోతాదు మించితే ప్రతి ఒక్క ఆహార పదార్థం కూడా విషమే అవుతుంది. మరో విషయం ఏంటంటే.. కొన్ని ఆహార పదార్థాలను విడి విడిగా తింటేనే మంచిది. మిక్సింగ్ చేసి తింటే ఇబ్బంది పెట్టే అవకాశం కూడా ఉంటుందట. ప్రతి కూరగాయల నుంచి శరీరానికి ఏదో ఒక రకమైన హెల్ప్ అందుతుంటుంది.కానీ కొన్ని కలిపి చేయడం వల్ల మాత్రం నెగిటివ్ ఫలితాలు వస్తుంటాయి. ఇందులో భాగంగా టమాట పాలకూరను కలిపి వండవద్దు అంటారు కొందరు. ఇలా మిక్స్ చేసి వండితే రాళ్లు అవుతాయని కూడా అంటారు. అంతేకాదు ఎగ్ కర్రీ వండినా అందులో టమాటాను కలపవద్దు అంటారు. మరి పాలకూర టమాట కలిపి వండడం వల్ల నిజంగానే ఏమైనా సమస్యలు వస్తాయా? ఓ సారి చదివేసేయండి. పాలకూర టమాట తినడం వల్ల ఎలాంటి నష్టం జరగదు అంటున్నారు నిపుణులు. ఆక్సలేట్స్ ఎక్కువగా ఉంటే కిడ్నీలో స్టోన్స్ వస్తాయి అంటారు నిపుణులు. అయితే పాలకూరలో ఈ ఆక్సలేట్స్ 750 మి. గ్రాములు ఉంటే.. టమాటోలో 150 మి. గ్రాముల ఆక్సలేట్స్ ఉంటాయి. అందుకే పాలకూర టమాట తింటే రాళ్లు వస్తాయి అంటారు. అయితే పాలకూర టమాట వండటం వల్ల 80 శాతం ఆక్సలేట్స్ నశిస్తాయట. కేవలం 4050 శాతం మాత్రమే పేగుల్లోకి వెళ్తాయట. 60 శాతం విసర్జనలో వెళ్లిపోతాయి అంటారు నిపుణులు. రక్తం లోపలికి వెళ్లినా కూడా లివర్ హ్యాండిల్ చేసి అందులో 15 శాతం బ్లడ్ లోకి పంపిస్తుందట. మిగతా వాటిని మోషన్ ద్వారా బయటకు పంపిస్తుందట. ఈ మెకానిజం వల్లనే పాలకూర టమాట తిన్నా కూడా రాళ్లు రావు అంటున్నారు నిపుణులు. అందుకే స్టోన్స్ ఉన్న వారు అయినా లేని వారు అయినా కూడా ఈ పాలకూర టమాటాను తినవచ్చు.

# నెలసరిలో వచ్చే నొప్పి వల్ల పిల్లలు పుట్టరా?

మహిళలు ఇంట్లో ఉంటారు వారికి ఏం టెన్షన్. హాయిగా తింటారు పడుకుంటారు అనే వారు చాలా మంది ఉన్నారు. కానీ ఒక ఆడపిల్లగా పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు ఆమెకు చాలా కర్తవ్యాలు ఉంటాయి. అందులోనూ చాలా ఆచారాలు కూడా ఉంటాయి. కొన్నింటిని ఆమె మాత్రమే భరించాలి. అందులో భాగంగానే ఏ మగవారు కూడా అనుభూతి చెందలేని కొన్ని సమస్యలు మహిళలకు మాత్రమే ఉంటాయి. నెలసరి, గర్భం, బాలింత, విదవరాలు వంటివి కేవలం అమ్మాయికి మాత్రమే సొంతం.ఇక నెలసరి వచ్చినా ఏది జరిగినా ఇంట్లో పనులు చేయకుండా ఉంటే ఆ ఇంట్లో ఏ పని ముందుకు సాగదు. మరి కొందరికి నెలసరి సమయంలో చాలా కడుపు నొప్పి వస్తుంటుంది. ఇలా కడుపు నొప్పి వస్తే పిల్లలు పుట్టరనే ఓ నఈమ్మకం కూడా ఉంది. మరి ఇది ఎంతవరకు కరెక్ట్. దీనిమీద వైద్యులు ఏమంటున్నారు అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. అయితే నెలసరి సమయంలో కడుపు నొప్పి ఎందుకు వస్తుంది? ఏ విధమైన నొప్పి అనే విషయాల మీద పిల్లలు పుడతారా? లేదా అనేది ఆధారపడి ఉంటుందట. నెలసరి మొదలైన దగ్గర నుంచి కడుపు నొప్పి ఉంటే అది కామన్ కడుపునొప్పి అంటున్నారు వైద్యులు. దీని వల్ల కడుపునొప్పి మాత్రలు కూడా వేసుకోవచ్చుట. దీని వల్ల పిల్లలు పుట్టరనే సమస్య లేదట. అయితే కొందరిలో 3035 సంవత్సరాల మధ్యలో ఉన్నప్పుడు నెలసరిలో కడుపు నొప్పి వస్తే దీనికి కారణాలు వేరుగా ఉంటాయి. ఫైబ్రాయిడ్, ఎడినోమినేషియా, పీసీఓడీ, గర్భసంచి ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు మీ కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఇలాంటి సందర్భాలలో మాత్రమే ప్రెగ్నెన్సీ విషయంలో కాస్త ఇబ్బంది ఉంటుందట. అందుకే సెకండరీ స్టేజ్ లో డాక్టర్ ను సంప్రదించి వారి సలహాలు సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వయసు పెరుగుతున్నకొద్దీ పిల్లలు పుట్టే అవకాశం మరింత తగ్గుతుంటుంది కాబట్టి జాగ్రత్త మస్ట్ అంటారు నిపుణులు.





# రాత్రి భోజనం తర్వాత వాకింగ్ చేస్తున్నారా..

నడక ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మనందరికీ తెలిసిందే. ఆరోగ్యంగా ఉండేందుకు చాలా మంది రన్నింగ్, బ్రిస్క్ వాకింగ్ చేస్తుంటారు. అలాగే రాత్రి భోజనం చేసిన వెంటనే పడుకోకుండా వాకింగ్ చేస్తూ ఉంటారు.అయితే రాత్రి భోజనం తర్వాత వేగంగా నడవాలా లేదా నెమ్మదిగా నడవాలా అనే చాలామంది మదిలో మెదిలే ప్రశ్న. రాత్రిపూట చాలామంది తరచుగా చూస్తూ ఉంటాం. రాత్రి భోజనం తర్వాత కొంత సమయం పాటు చల్లగాలికి నడిచి ఆ తర్వాత మెల్లిగా పడుకుంటారు. అయితే ఆహారం తిన్నాక నేరుగా పడుకునే వారు కొందరున్నారు. ఇలా చేయడం వల్ల ఫుడ్ సరిగా జీర్ణం కాదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత జీర్ణ సమస్యలు రావచ్చు. ఈ సమస్యను నివారించడానికి ఆహారం తిన్న తర్వాత తప్పనిసరిగా నడవాలి. అయితే మీరు ఎంతసేపు, ఏ వేగంతో నడవాలో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి 7 గంటలకే డిన్నర్ చేయాలని పలువురు ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రాత్రి భోజనం చేసిన వెంటనే వాకింగ్‌కి వెళ్లకండి. తిన్న తర్వాత కనీసం గంట సేపు గ్యాప్ ఇవ్వాలంటున్నారు. అలాగే రాత్రిపూట స్పీడ్ గా కాకుండా వీలైనంత నెమ్మదిగా నడవండి. రాత్రి భోజనం తర్వాత అరగంట నుంచి గంట వరకు సాధారణంగా నడవాలంటున్నారు. అలా కాకుండా వేగంగా నడవడం వల్ల కడుపులో నొప్పి వస్తుందట. 1. సులభంగా ఆహారం జీర్ణం.. రాత్రి భోజనం చేసిన తర్వాత అరగంట పాటు నడవడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడుతుంది. అజీర్ణం, కడుపునొప్పి, గ్యాస్ వంటి సమస్యలు కూడా రావు. 2. మెటబాలిజం బూస్ట్.. రాత్రి భోజనం తర్వాత నడవడం వల్ల మీ జీవక్రియ పెరుగుతుంది. మీ బరువును అదుపులో ఉంచుతుంది. 3. రోగనిరోధక శక్తి.. రాత్రి భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేసే అలవాటు వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీని ద్వారా అనేక రకాల సీజనల్ వ్యాధుల నుంచి కూడా రక్షణ పొందుతారు. మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ నడవాలి. 4. ప్రశాంతమైన నిద్ర.. నడక వల్ల శరీరంలో ఎండార్ఫిన్ అనే హార్మోన్ విడుదలవుతుంది. ఈ హార్మోన్ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది, దీని వలన మంచి నిద్ర వస్తుంది.

# మునక్కాయలు అతిగా తింటున్నారా..

మనలో చాలా మంది మునక్కాయలు ఇష్టంగా తింటారు. ఇందులోని పోషకాలు రక్తంలో చక్కెర, ఇన్సులిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. కానీ, మధుమేహ వ్యాధిగ్రస్తులు మునగకాయ తినేటప్పుడు కాస్త జాగ్రత్తగా ఉండాలి.. ఇది హైపోక్సేమియాకు కూడా కారణమవుతుంది. షుగర్‌ను నియంత్రించడానికి, నిపుణులు మీ ఆహారంలో తక్కువ మొత్తంలో మునగకాయలను మాత్రమే తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. మునగలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ ప్రమాదకరం. శరీరానికి ఫైబర్ అవసరం అయినప్పటికీ, అతిగా తినడం మంచిది కాదు. పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల డయేరియా, మలబద్ధకం, ప్రేగు సమస్యలు, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కొంతమంది మునగకాయలను ఎక్కువగా తినడానికి ఇష్టపడరు. ఎందుకంటే ఇందులో ఉండే కొన్ని రసాయనాలు కొందరిలో అలర్జీని కలిగిస్తాయి. మునగకాయలను ఎక్కువగా తినడం వల్ల అలర్జీ వస్తుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్నవారికి ఇది మరింత హానికరమని నిపుణులు అంటున్నారు. గర్భధారణ సమయంలో మహిళలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. వీటిలో ములగ కూరలు కొన్నిసార్లు గర్భిణీ స్త్రీలలో అలెర్జీలకు కారణమవుతాయి. ఇది పుట్టబోయే బిడ్డపై కూడా ప్రభావం చూపుతుంది.





## నితిన్ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్..!

టాలీవుడ్ యాక్టర్ నితిన్ కెరీర్ చాలా కాలంగా బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్ సినిమాలతో సాగుతుందని తెలిసిందే. భీష్మ తర్వాత నితిన్‌కు సరైన హిట్టు పడలేదు. రాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలపై భారీ అంచనాలే పెట్టుకున్న నితిన్‌కు ఈ రెండు ప్రాజెక్టులు బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశనే మిగిల్చాయి. రెండూ భారీ డిజాస్టర్స్‌గా మిగిలిపోయాయి. ఇక నెక్స్ వేణు యెల్దండితో ఎల్లమ్మ, విక్రమ్ కే కుమార్‌తో మరో సినిమాను లైన్‌లో పెట్టాడు నితిన్. వీటిలో విక్రమ్ కే కుమార్‌తో చేయబోయే సినిమా హై బడ్జెట్ స్పోర్ట్స్ డ్రామా ఉండబోతుందని గతంలో వార్తలు వచ్చాయని తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈ మూవీలో నితిన్ హార్స్ రైడర్ (గుర్రపు స్వారీ చేసే వ్యక్తి)గా కనిపించబోతున్నాడట. అంతేకాదు మేకర్స్ ఈ చిత్రానికి స్వారీ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో వార్త ఒకటి హల్ చల్ చేస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరి నితిన్ ఒకేసారి ఎల్లమ్మ, విక్రమ్ కే కుమార్ సినిమాలను చేస్తాడా..? లేదంటే ఏదైనా ఒక సినిమాపై మాత్రమే ఫోకస్ పెడతాడా..? అన్నది తెలియాల్సి ఉంది. ఇష్క్ సినిమాతో నితిన్ కెరీర్‌కు బిగ్గెస్ట్ బ్రేక్ ఇచ్చాడు విక్రమ్ కే కుమార్. మరి నితిన్, విక్రమ్ కే కుమార్ కాంబోలో వచ్చే సినిమా ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందో చూడాలంటున్నారు సినీ జనాలు.

## ఫోన్, సోషల్ మీడియా ద్వారా పరామర్శలు



ప్రముఖ నటి రాధిక శరత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. అప్పట్లో చాలా సినిమాలలో హీరోయిన్‌గా నటించిన రాధిక ఈ మధ్య సపోర్టింగ్ రోల్స్ పోషిస్తుంది. తెలుగు, తమిళం, మలయాళ భాషలలో నటిస్తూ అలరిస్తుంది. అయితే రాధిక శరత్‌కుమార్ ఆకస్మికంగా అస్వస్థతకు గురయ్యారు. ఆమెను జూలై 28న చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చినట్టు సమాచారం. మొదట ఇది సాధారణ జ్వరమని భావించినా, వైద్య పరీక్షల అనంతరం డెంగ్యూ సోకినట్టు నిర్ధారణ అయ్యింది.దినమలర్ అనే తమిళ మీడియా కథనం ప్రకారం, రాధిక ఆరోగ్యాన్ని వైద్యులు అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యేకంగా ఆమెకు చికిత్స అందిస్తున్నట్టు తెలుస్తుంది.. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉన్నా, పూర్తి కోలుకునే వరకు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆ తర్వాతే డిశ్చార్జ్ చేసే అవకాశముంది. ఆమె ఆసుపత్రిలో చేరిన వార్త వెలువడగానే అభిమానులు, కోలీవుడ్ ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. పలువురు సినీ ప్రముఖులు, సహనటులు ఫోన్, సోషల్ మీడియా ద్వారా పరామర్శలు తెలియజేస్తున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. తెలుగు సినీ ప్రియులకు రాధిక శరత్‌కుమార్ అంటే ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవితో కలిసి 16 సినిమాల్లో జంటగా నటించి అదరగొట్టారు. భారతీరాజా దర్శకత్వం వహించిన తమిళ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన రాధిక, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో పలు హిట్ చిత్రాల్లో నటించారు. నటిగా మాత్రమే కాకుండా, రాధిక నిర్మాతగా కూడా పలు విజయవంతమైన టీవీ సీరియల్స్ మరియు సినిమాలకు పర్యవేక్షణ చేశారు. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసారు రాధిక.

## పార్లమెంట్ ఆవరణలో బాలయ్య సందడి..!



నందమూరి బాలయ్య ఇటు సినిమాలు అటు రాజకీయాలతో బిజీగా గడుపుతున్నారు. కొద్ది రోజులుగా అఖండ 2 చిత్ర షూటింగ్‌తో బిజీగా ఉన్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పార్లమెంటు ఆవరణలో సందడి చేశారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను ప్రతి రోజు పార్లమెంటుకు సైకిల్‌పై వస్తానని చెప్పి ఆ సైకిల్‌ని బాలకృష్ణకు చూపించారు. బాలయ్య ఆ సైకిల్‌పై ఎక్కి కాసేపు సందడి చేశారు. అనంతరం ఆయన పార్టీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓంబిర్లాతో సమావేశమయ్యారు.అనంతరం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతులు అందజేసినట్టు తెలుపస్తుంది.. అయితే సైకిల్ ఎక్కి సందడి చేసిన బాలయ్య వీడియో ఇప్పుడు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది.

నటసింహం నందమూరి బాలకృష్ణ వరుస హిట్స్‌తో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం అఖండ 2 అనే చిత్రం చేస్తుండగా, ఈ మూవీ హిట్ అయితే ఆయన ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ చేరుతుంది. "అఖండ 2 తాండవం" కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అఖండ చిత్రం భారీ విజయం సాధించడంతో అఖండ 2 కూడా రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ విశ్వసిస్తున్నారు. అయితే ఈ సినిమా తర్వాత బాలయ్య సాలిడ్ లైనప్ తో సిద్ధంగా ఉండగా ఈ చిత్రాల్లో విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కలయికలో మూడోసారి వర్క్ చేయనున్నారు అనే టాక్ కూడా వినిపిస్తుంది.

గతంలో క్రిష్ తో గౌతమి పుత్ర శాతకర్ణి, ఎన్టీఆర్ బయోపిక్ చిత్రాలు చేసిన విషయం తెలిసిందే. వీటి తర్వాత హ్యాట్రిక్ సినిమా కోసం రెడి అవుతున్నారట. మరి ఈ సినిమా కోసం బాలయ్య మరోసారి డ్యూయల్ రోల్ చేసేందుకు రెడీగా ఉన్నట్టు టాక్ నడుస్తుంది. ఇప్పటికే క్రిష్.. బాలయ్యని కలిసి కథ వినిపించగా, అది ఎంతగానో నచ్చడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడనుందని అంటున్నారు. బాలయ్య ఇపుడు వరకు ఎన్నో సినిమాలలో డ్యూయల్ రోల్ చేయగా, ఇప్పుడు క్రిష్ సినిమా కోసం మళ్లీ రెండు పాత్రల్లో అలరించనున్నారని తెలిసి ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు.



## 'సైయారా' సంచలనం.. 'ఛావా' రికార్డు బద్దలు..!

బాలీవుడ్‌తో పాటు ప్రస్తుతం ఇండియా అంతటా వినిపిస్తున్న పేరు సైయారా. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా సంచలనాలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం రూ. 400 కోట్ల వసూళ్లను రాబట్టి విజయవంతంగా దూసుకెళుతుంది. ఇదిలా వుంటే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును అందుకుంది. ఓవర్సీస్‌లో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సొంతం చేసుకున్న బాలీవుడ్ సినిమాగా రికార్డు నెలకొల్పిన 'ఛావా'సినిమా రికార్డును బీట్ చేసింది సైయారా. ఛావా సినిమా వరల్డ్ వైడ్‌గా రూ.91 కోట్లు వసూళ్లను రాబట్టి.. ఈ ఏడాది టాప్‌లో ఉండగా.. కేవలం 13 రోజుల్లోనే ఈ రికార్డును అధిగమించి రూ.94 కోట్లతో దూసుకుపోతుంది సైయారా. ఈ చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయిన్‌లుగా నటించారు.


## అమ్మాయి మనసు గెలిచేందుకు..

నారా రోహిత్ కథానాయకుడిగా రూపొందుతున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ 'సుందరకాండ'. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకుడు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాజేష్ మహంకాళి నిర్మాతలు. ఈ నెల 27న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ప్లీజ్ మేమ్..' అంటూ సాగే ఈ పాటను శ్రీహర్ష ఈమని రాయగా, లియోన్ జేమ్స్ స్వరపరిచారు. అర్జున్ చాందీ, దీపక్ బ్లూ, అరవింద్ శ్రీనివాస్, సాయిశరణ్, రేష్మా శ్యామ్, హరిప్రియా, లవితా లోబో కలిసి ఈ పాటను ఆలపించారు. కథానాయిక శ్రీదేవిని ఇంప్రెస్ చేసేందుకు హీరో తన ఫ్రెండ్స్‌తో కలిసి చేసే ప్రయత్నమే ఈ పాట. విశ్వరఘు కొరియోగ్రఫీ ఈ పాటకు హైలైట్. వృతి వాఘాని మరో కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో నరేష్, వాసుకి ఆనంద్, సత్య, అజయ్, వీటీవీ గణేశ్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూప లక్ష్మి, సునైనా, రఘుబాబు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ప్రదీప్ ఎం.వర్మ, నిర్మాణం: సందీప్ పిక్చర్ ప్యాలెస్.




## దీపావళికి శ్రీలీల సినిమా..!

ప్రస్తుతం బాలీవుడ్‌లో శ్రీలీల ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కార్తీక్ ఆర్యన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకుడు. ఈ ఏడాది దీపావళికి సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ గతంలో ప్రకటించారు. అయితే.. తాజాగా ఈ సినిమాను ఈ ఏడాది విడుదల చేయడం లేదంటూ దర్శకుడు అనురాగ్ బసు పెద్ద బాంబ్ పేల్చారు. అనురాగ్ నుంచి ప్రకటన రాగానే.. బీటౌన్ మీడియా ఈ సినిమాపై తోచిన రీతిలో కథనాలు అల్లేశాయి. ఈ సినిమా కథతో రీసెంట్ బ్లాక్‌బస్టర్ 'సయారా' కథ పోలి ఉండటంతో కథలో మార్పులు చేర్పులు చేస్తున్నారని, అందుకే ఆలస్యం అవుతున్నదని ఓ కథనం విపరీతంగా వైరల్ అవుతున్నది. దీనిపై మళ్లీ అనురాగ్ స్పందించారు. "సయారా' కథకూ మా కథకూ పొంతనే లేదు. హీరో కార్తీక్ ఆర్యన్ డేట్స్ ప్రాబ్లమ్ వల్లే సినిమా విడుదలను వచ్చే ఏడాదికి వాయిదా వేశాం. ఇప్పటికే షూటింగ్ 40 శాతం పూర్తయింది. మిగతా పార్ట్‌ని త్వరలోనే పూర్తి చేసి, వచ్చే ఏడాది మార్చిలో సినిమాను విడుదల చేస్తాం.' అని అనురాగ్ బసు తెలిపారు . ఏదేమైనా బాలీవుడ్‌లో శ్రీలీల చేస్తున్న తొలి సినిమా ఇలా వాయిదా పడటం ఆమె అభిమానుల్ని బాధకు గురిచేస్తున్నది. ప్రస్తుతం శ్రీలీల తెలుగులో పవన్‌కల్యాణ్‌కు జోడీగా 'ఉస్తాద్ భగత్‌సింగ్', తమిళంలో 'పరాశక్తి' చిత్రాల్లో నటిస్తున్న విషయం తెలిసిందే.



## అశ్విన్‌బాబు హీరోగా వచ్చినవాడు గౌతముడు

అశ్విన్‌బాబు హీరోగా రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్'. మామిడాల ఎం.ఆర్.కృష్ణ దర్శకుడు. టి.గణపతిరెడ్డి నిర్మాత. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. నేడు అశ్విన్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్న అశ్విన్‌బాబుని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఇటీవలే చిత్రీకరించిన ట్కక్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని, హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ సినిమా రూపొందిస్తున్నామని, మేకర్స్ తెలిపారు. రియా సుమన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్, వీటీవీ గణేశ్ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఎం.ఎన్.బాల్‌రెడ్డి, సంగీతం: గౌరహరి, నిర్మాణం: అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్.



## ప్రాణమిత్రుల ప్రయాణం

ప్రస్తుతం టాక్ ఆఫ్‌ది ఇండస్ట్రీగా మారిన వెబ్ సిరీస్ 'మయసభ: రైజ్ ఆఫ్ ది టైటాన్స్'. దేవకట్టా, కిరణ్ జయకుమార్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కు విజయకృష్ణ లింగమనేని, శ్రీహర్ష నిర్మాతలు. ఈ నెల 7 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ సోనీ లీవ్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు. హీరో సాయిదుర్గతేజ్ ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి, ట్రైలర్‌ని లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. 'ఇదో అందమైన ఊహ. ఇద్దరు ప్రాణమిత్రుల ప్రయాణమే ఈ కథ. పరిస్థితుల వల్ల వారిద్దరి మధ్య ఏర్పడిన దూరం ఏంటి? అనే కాన్సెప్ట్‌తో ఈ సిరీస్ తీశాం. ఏపీ రాజకీయాల గురించి నిర్మాత శ్రీహర్ష నాదగ్గరకు వచ్చి మాట్లాడటంతో ఈ ప్రాజెక్ట్ మొదలైంది. ముందు మూడు భాగాలుగా సినిమాకోసం కథ రాశాను. బడ్జెట్ దృష్ట్యా మళ్లీ ఆ కథను సిరీస్‌గా మార్చి రాశాను. ఈ కథ అనుకున్న వెంటనే ముందు నాకు గుర్తొచ్చిన నటుడు ఆది. ఆదిని మ్యాచ్ చేసేందుకు చైతన్య చాలా కష్టపడ్డారు.

ఈ ప్రాజెక్టు కోసం 264మంది కొత్తవాళ్లను తీసుకున్నాం. సాంకేతికంగా కూడా అద్భుతంగా ఈ సిరీస్ ఉంటుంది.' అని దర్శకుడు దేవ కట్టా తెలిపారు. ఇంకా సోనీ లివ్ బిజినెస్ హెడ్ ధనీష్ కాంజీ, హీరోలు ఆది పినిశెట్టి, చైతన్యరావ్, నిర్మాతలు శ్రీహర్ష, విజయకృష్ణ లింగమనేని, చరితా వర్మ, దివ్యా దత్తా, శ్రీకాంత్ అయ్యంగార్, రవీంద్ర విజయ్, డీవోపీ సురేశ్, సంగీత దర్శకుడు శక్తికాంత్ కార్తీక్, సహ దర్శకుడు కిరణ్ కూడా మాట్లాడారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in